

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 19 ఫిబ్రవరి 2025






## తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపును కాంక్షిస్తూ తాడేపల్లిగూడెం పట్టణంలో స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జీ, బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీలు కలసి ప్రచారం చేసారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం వారు పట్టభద్రుల అభ్యర్థి రాజశేఖరం గెలుపుకు మద్దతుగా తాడేపల్లిగూడెం పట్టణంలోని వివిధ ప్రైవేట్ బ్యాంకులు ఉద్యోగులు, ఎఫ్.సి.ఐ గోడౌన్స్ ఉద్యోగులు, పోస్ట్ ఆఫీస్, ఎల్ఐసి ఆఫీసులో పనిచేసే ఉద్యోగుల దగ్గరకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్ల అమరావతికి, పోలవరానికి అవసరమైన నిధులను తెచ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లుగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా కూటమి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి, వర్తనపల్లి కాశి, మైలవరపు రాజేంద్రప్రసాద్, యంత్రపాటి రాజు, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య,అడబాల మురళి, చాపల రమేష్, నీలపాల దినేష్, బైనపాలేపు ముఖేష్, గట్టిమ్ నాని, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, అనిల్, శ్రీను, సండక రమణ, దస్తగిరి, కటికిరెడ్డి కళ్యాణి, తెలుగుదేశం నాయకులు పట్నాల రాంపండు, వాడపల్లి వెంకట సుబ్బరాజు, ఎరుబండి సతీష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, దాట్ల జగన్నాథరాజు, లీల, నక్క చిట్టిబాబు, బిజెపి నాయకులు దువ్వ శ్రీను, రామగాని సత్యనారాయణ, పడాల కావ్యరెడ్డి, బెనర్జి, గంగాధర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 19 ఫిబ్రవరి 2025




## వేల ఏళ్లుగా సనాతన ధర్మం పరిఢవిల్లుతోంది

★ సనాతన ధర్మం భారతీయులందరి ఏకత్వం
★ దేశంలో సగం జనాభా పుణ్య స్నానాలు ఆచరించడం గొప్ప విషయం
★ శ్రీ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మహా కుంభమేళా ఏర్పాట్లు పక్కాగా చేసింది
★ ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో సతీసమేతంగా పుణ్య స్నానాలు ఆచరించిన పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: 'వేల సంవత్సరాలుగా కుంభమేళా జరుగుతున్నట్లు చరిత్ర చెబుతోంది. నేను గతంలో ఒక యోగి ఆత్మకథ అనే పుస్తకం చదువుతున్నప్పుడు దానిలో కుంభమేళా గురించి వివరిస్తూ ఉన్న వాక్యాలు చదివాను. సుమారు మూడు దశాబ్దాలుగా కుంభమేళాను గమనిస్తున్నాను. ప్రతిసారీ రావాలని భావించినా కుదరలేదు. ఇప్పుడు మహా కుంభమేళాకు రావడం చాలా ఆనందం కలిగిస్తోంది' అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. మంగళవారం సాయంత్రం ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళాకు శ్రీ పవన్ కళ్యాణ్, శ్రీమతి అనా కొణిదెల దంపతులు హాజరై పుణ్య స్నానం ఆచరించారు, అనంతరం త్రివేణి సంగమానికి హారతులిచ్చారు. శ్రీ అకీరా నందన్, శ్రీ త్రివిక్రమ్, శ్రీ ఆనంద సాయి పుణ్య స్నానాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "భారతీయులంతా విభిన్నమైన జాతులు, తెగలు, సంప్రదాయాలను ఆచరిస్తున్నప్పటికీ సనాతన ధర్మం విషయంలో మాత్రం ఏకమవుతారు. దేశం విషయంలో భిన్నత్వంలో ఏకత్వం ఎలా పని చేస్తుందో ధర్మం విషయంలో కూడా భారతీయుల్లో అదే రకమైన ఏకత్వం పని చేస్తుంది. వేల ఏళ్లుగా సనాతన ధర్మం వర్ధిల్లుతోంది. సనాతన ధర్మం ఇలాగే భవిష్యత్తులోనూ పరిఢవిల్లాలి. దాదాపు దేశంలో సగం జనాభా కుంభమేళాకు తరలి రావడం చాలా పెద్ద విషయం. ప్రపంచంలో ఇలాంటి మహా కార్యక్రమం ఇప్పటివరకు జరగలేదు. ఇది సనాతన ధర్మం ఆచరించే ప్రతి ఒక్కరి మహా పండుగగా భావిస్తున్నారు. దేశంలోని నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించి వెళ్లడం మహా అద్భుతం. 50 రోజులుగా 50 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించిన మహా కుంభ మేళాలో జరిగిన కొన్ని సంఘటనలు దురదృష్టకరం. సనాతన ధర్మాన్ని పాటించే వారిపైన, సనాతన ధర్మాన్ని నమ్మే వారి పైన ఇలాంటి సమయంలో కొందరు నేతలు ఇష్టానుసారం మాట్లాడటం బాధ్యతారాహిత్యమే. మహా కుంభ మేళా నిర్వహణలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పని చేస్తోంది. ఒక భారీ సమూహం ఒక చోట గుమి కూడినప్పుడు కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి. దాన్ని మొత్తంగా సనాతన ధర్మానికి ఆపాదించి, ఆ ధర్మాన్ని నమ్మేవారిపై, సనాతన ధర్మంలో ఆచరించే సంప్రదాయాల నిర్వహణ గురించి ఇష్టానుసారం వ్యాఖ్యానించడం సబబు కాదు. ఇలాంటి దుర్ఘటనలు ఇతర మత ధర్మాలను పాటించే కార్యక్రమాల్లో జరిగితే రాజకీయ నాయకులు ఇలాగే స్పందించేవారా? ఏదైనా దుర్ఘటన జరిగినప్పుడు ఏదో ఒకటి మాట్లాడటం సులభం. కేవలం హిందూ సంప్రదాయాలు, సనాతన ధర్మం కార్యక్రమాల నిర్వహణలో ఏదైనా దుర్ఘటన జరిగితే వెంటనే నాయకులు మాట్లాడటం మొదలుపెడతారు. పోలీసులు, అధికారులు సమన్వయంతో పని చేసి, పక్కాగా తగిన సౌకర్యాలు కల్పించినా, ఒక్కోసారి అనుకోని విధంగా ఘటనలు జరగడం బాధాకరం. ఇటీవల తిరుపతిలో జరిగిన దుర్ఘటనకు ముందు కూడా పక్కాగా ఏర్పాట్లు చేసినా ఒకేసారి సమూహంలో వచ్చిన కదలిక వల్ల తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇలాంటి దుర్ఘటనలు దేశంలో ఏ ప్రాంతంలో జరిగినా అక్కడ పరిస్థితిని అర్థం చేసుకొని స్పందిస్తే బాగుంటుంది. సనాతన ధర్మం నమ్మే వారి మనోభావాలను దెబ్బ తీసేలా మాట్లాడడం మంచిది కాదు" అన్నారు.

## మేధావుల సమావేశం

శతఘ్ని న్యూస్: గుంటూరు, ప్రజా సంక్షేమం వికసిత్ భారత్ లక్ష్యం రూపొందించిన కేంద్ర బడ్జెట్ (2025-2026)పై మంగళవారం మేధావుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మరియు ఎన్.డి.ఏ శాసనసభ్యులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## టిడ్కో గృహ సముదాయానికి త్రాగునీరు సరఫరా



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, టిడ్కో గృహ సముదాయానికి జనసేన నేత కల్వకొలను తాతాజీ సమకూర్చిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగు నీరు సరఫరా చేసారు. ఏలో 21, బి లో 4, సిలో 26బ్లాక్ లకు త్రాగునీరు సరఫరా చేసారు. కుటుంబానికి 3బిందెలు వంతున నీరు సరఫరా చేసారు. టిడ్కో సి 20 బ్లాక్ కు చెందిన అప్పిరెడ్డి కృష్ణమోహన్ ట్యాంకర్ దగ్గర ఉండి నీరు పంపిణీ చేసారు.

## భీమవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: భీమవరం, ఈ నెల ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలిపించాలని సోమవారం క్యాంపెయినింగ్ నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జనసేన ఎంపీటీసీ గుల్లిపల్లి విజయలక్ష్మి, వెంకట లక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 19 ఫిబ్రవరి 2025




## శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ లో చేరికలు

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కాసరం పంచాయతీ నుండి 50 కుటుంబాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి ఈరోజు జనసేన పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా గారు శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీలలో చేస్తున్న అభివృద్ధి చూసి ,ఆయన నాయకత్వంలో తమ పంచాయతీలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ప్రతి సమస్య ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ద్వారా పరిష్కరిస్తామని వినుత గారు హామీ ఇవ్వడం జరిగింది.



## చనిపోయిన డ్రైవర్ భార్యకు ఉద్యోగం ఇవ్వండి



శతఘ్ని న్యూస్: నెల్లూరు, కార్పొరేషన్ కార్యాలయంలో డ్రైవరుగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మృతి చెందడం బాధాకరమని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఈ మేరకు ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో మంగళవారం కమిషనర్ సూర్య తేజని కలిసి సుబ్రమణ్యం భార్యకు ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం విషయంలో కమిషనర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని తెలిపారు. ఈ విషయంపై కమిషనర్ స్పందించి తగిన సాయం చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరరామిరెడ్డి, అనుదీప్, ఖరీం, మనోజ్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తికొండ చెన్నమ్మకి అండగా జనసేన..!



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, పొన్నలూరు మండలం, చౌటపాలెం గ్రామానికి చెందిన గుత్తికొండ చెన్నమ్మ అనే మహిళకు పూర్వికుల నుండి భూమి వారసత్వంగా వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వంలో గుత్తికొండ చెన్నమ్మకి తెలియకుండా ఆమె భూమిని మరొకరు ఆన్లైన్లో పేరు నమోదు చేయించుకోవడం జరిగింది. భూమి మాత్రం ఆమె ఆధ్వర్యంలో సాగు చేసుకుంటూ ఉంది, కానీ పేరు మాత్రం ఆన్లైన్లో మరొకరు నమోదు చేసుకుని ఉన్నారు. ఎందుకు ఇలా జరిగిందని గుత్తికొండ చెన్నమ్మ వెళ్లి అడగగా ఆమెను బెదిరిస్తూ దుర్భషలాడారు. ఈ భూమి సమస్య మీద గత సంవత్సరం నుండి బాధితురాలు అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదు. మంగళవారం న్యాయం కోసం జనసేన పార్టీ నాయకులను ఆశ్రయించారు. గుత్తికొండ చెన్నమ్మకి జనసేన పార్టీ అండగా ఉంటుంది, వారికి న్యాయం జరిగేంతవరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుందని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ పిఓసి కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండల జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, తిరుమలరెడ్డి, పత్తిపాటి మాధవరావు, ఖాజావలి, గోగన చిన్నబాబు, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ముప్పా చిన్న పాల్గొన్నారు.

## విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో దాసరి రాజు



శతఘ్ని న్యూస్: పలాస నియోజకవర్గం మందస మండలం పొత్తంగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెవిటమ్మా, భూలోక మాత, కొత్తమ్మ తల్లి, విగ్రహముల ప్రాణప్రతిష్ట మరియు మందిర మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని అమ్మవారిని ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దాసరి రాజు దర్శించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రోకళ్ల భాస్కరరావు, రంగాల హేమంతు, చందు, సంతోష్ మరియు స్థానిక జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో నక్ష ప్రారంభం

శతఘ్ని న్యూస్: నెల్లూరు, పట్టణాలు, నగరాల్లోని అణువణువు ఇకపై డిజిటల్ రూపంలో నిక్షిప్తం కానుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడరనైజేషన్ కార్యక్రమంలో భాగంగా 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని చేపట్టింది. మంగళవారం దేశవ్యాప్తంగా రెండు లక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నక్ష డ్రోన్ ఫ్లైట్ ని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, వై.రవికుమార్, మరియు నెల్లూరు జిల్లా మునిసిపల్ ఆఫీసర్స్, ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శతఘ్ని న్యూస్: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం 7 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ ఉదయం సాయంత్రం

26-02-2025. ధ్వజారోహణం(మేష లగ్నం). పెద్దశేష వాహనం

27-02-2025 చిన్నశేష వాహనం హంస వాహనం

28-02-2025. సింహ వాహనం ముత్యపుపందిరి వాహనం

01-03-2025 కల్పవృక్ష వాహనం. సర్వభూపాల వాహనం

02-03-2025 పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం) గరుడ వాహనం

03-03-2025 హనుమంత వాహనం గజ వాహనం

04-03-2025 సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం

05-03-2025 రథోత్సవం అశ్వ వాహనం

06-03-2025 చక్రస్నానం ధ్వజారోహణం

ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 7న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 19 ఫిబ్రవరి 2025





## నరసాపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: నరసాపురం, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ మంత్రివర్యులు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నరసాపురం మండలంలోని ఎల్బీ చర్ల, చామకూరిపాలెం, తూర్పు తాళ్ళు, పసలదీవి పలుచోట్లలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మండల జనసేన టిడిపి అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, వాతాడి ఉమా, గుబ్బల మారాజు, బందెల రవీంద్ర, కటకంశెట్టి సంజీవరావు, కంచర్ల ఫణి, బల్ల హనుమంతు, పులపర్తి రాంబాబు, గుత్తుల సాయి, గోల్డ్ రాజు, గన్నాబత్తుల దుర్గా ప్రసాద్, పార్థసారధి బైనపాలెం, అందే రామకృష్ణ, జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పట్టాభి కోదండ రామస్వామి ప్రథమ వార్షికోత్సవం



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, పొదిలి మండలంలోని శ్రీ పట్టాభి కోదండ రామస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారి కళ్యాణాన్ని, దేవస్థానం కార్యనిర్వాహకులు, సామాజిక కార్యకర్త, జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవుని ఊరేగింపు, నృత్య కళాకారులతో కోలాటం, అన్నింటికీ మించి అన్ని దానాలలో గొప్ప దానమైన అన్నదానం చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సుబ్బాలమ్మ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కోనసీమజిల్లా, అమలాపురం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ సుబ్బాలమ్మ సప్తమ వార్షికోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన బులియన్ వ్యాపారులు. అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు వైసీపీని ఎప్పుడో మరచిపోయారు: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకోవటమే కాకుండా చెప్పటానికి వీలులేని ఆకృత్యాలకు పాల్పడ్డ ప్రతీ వైసీపీ నాయకుడు పాప ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందేనని, రానున్న రోజుల్లో వైసీపీ నేతలతో జైళ్లు కూడా పట్టవని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వైసీపీ నేరస్థుల మూలాఖత్ యాత్రలకు జగన్ శ్రీకారం చుడితే బాగుంటుందని అయన ఎద్దేవా చేశారు. మంగళవారం జైల్లో ఉన్న వల్లభనేని వంశీతో మూలాఖత్ అనంతరం తాము అధికారంలోకి రాగానే అధికారుల బట్టలూడదీస్తామంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై అయన తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజలే వైసీపీని 11 పీలికలు చేశారని అయినా ఆ పార్టీ నేతల్లో పైసాచికత్వం ఏమాత్రం తగ్గలేదని మండిపడ్డారు. అధికారం కోల్పోయిన జగన్ కు మతిభ్రమించిందని అయన వ్యాఖ్యలను ఆ పార్టీ నేతలే అసహించుకుంటున్నారన్నారంటూ దుయ్యబట్టారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని వైసీపీని ప్రజలు ఎప్పుడో మరచిపోయారన్నారు. మాట్లాడితే తాము అధికారంలోకి వస్తామంటూ జగన్ గాల్లో మేడలు కడుతున్నారంటూ విమర్శించారు. జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రావటం కల్ల అంటూ వ్యాఖ్యానించారు. వైసీపీకి ఇక భవిష్యత్ లేదని ఆ పార్టీలో అక్కడక్కడున్న మంచి నేతలు తమ భవితవ్యం గురించి ఆలోచించుకోవాలని ఆళ్ళ హరి హితవు పలికారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు



శతఘ్ని న్యూస్: కందుకూరు పట్టణంలోని శ్రీ వివేకా డిగ్రీ కళాశాల నందు జరుగుతున్న ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎం.బి.ఏ మూడవ సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించి యూనివర్శిటీకి మంచిపేరు తీసుకొని రావాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలను వ్రాస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు నిశితంగా పరిశీలించారు. అనంతరం పరీక్షా నిర్వాహకులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా, సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తూ ఉండటంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కందుకూరులోని శ్రీ వివేకా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం నందు మూడవ సెమిస్టర్ పరీక్షలను సింగరాయకొండలోని అభినవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ కు చెందిన 17 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు వ్రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరుగుతూ ఉండటం పట్ల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి: మనుబోలు శ్రీనివాసరావు



శతఘ్ని న్యూస్: తిరువూరు, కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ మంగళవారం తిరువూరులో ప్రచారం నిర్వహించిన తిరువూరు నియోజకవర్గ జనసైనికులు. ముందుగా తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ మనుబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రాజుపేటలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తిరువూరు మండల జనసైనికుల సమావేశంలో 61, 62, 63, బూత్ లకు జనసేన పార్టీ బూత్ కన్వీనర్లను నియమించినట్లు ఆయన తెలియజేశారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఆదేశానుసారం కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క జనసైనికుడిపై ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కాబట్టి అలసత్వం తీసుకోకుండా ప్రతి ఒక్క జనసైనికుడు కూటమి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని జన సైనికులకు ఆయన దేశాన్ని నిర్దేశం చేశారు. ఇదే సందర్భంలో జనసేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, వనపర్ల డేవిడ్ రాజు, ఏ కొండూరు మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల్ రమేష్ రెడ్డి, మోదుగ వెంకటేశ్వరరావు, మేకల జాన్, తదితర తెలుగుదేశం నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలియజేశారు.. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపును కాంక్షిస్తూ తిరువూరు టౌన్ లోని, నారాయణ టెక్నో స్కూలు, డ్రీమ్ ఇండియా హైస్కూల్, నాగార్జున జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రముఖ వ్యాపార కూడలిలో ముత్తూట్ ఫైనాన్స్, జై బావి సెంటర్లో ప్రచారం నిర్వహించినట్లు ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల, పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తమ యొక్క సమస్యలను కూటమి నాయకుల దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా తన దృష్టికి తీసుకు వచ్చినట్లు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టౌన్ నాయకులు లింగినేని సుధాకర్, పసుపులేటి రవీంద్ర, బత్తుల వెంకటేశ్వరరావు, రామిశెట్టి జగన్, బండారి తరుణ్, ఉయ్యూరు శరత్, ఉయ్యూరు మీనా కుమారి, ఆరేపల్లి నవీన్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 19 ఫిబ్రవరి 2025

# శేరిలింగంపల్లిలో అభివృద్ధి ఎక్కడ..?: డా.మాధవరెడ్డి




శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి, మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.మాధవరెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చడం, గాజుగ్లాసు సింబల్ ను రిజర్వ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లిలో సమస్యలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారులను కలిసి పిర్యాదు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదు. ప్రజాప్రతినిధిలు శంకుస్థాపనలు చేసిన కూడా పనులు మొదలు పెట్టడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని, ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అయిపోతుంటే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ధన దాహానికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. చందానగర్ సర్కిల్ లో 100 కోట్లు పన్నులు వసూలు అయినా కూడా అభివృద్ధి పనులను అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదు. రోడ్లను తవ్వి కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయడం లేదు. ఎక్కడ చూసిన రోడ్లు, గుంతలమయంగా కనిపిస్తున్నాయి. అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. వర్షాలు పడ్డప్పుడు రోడ్లపై గుంతలు ఏర్పడడం సహజం. కాగా ఇప్పుడు వర్షాలు లేకున్నా అదే పరిస్థితి ఉంది. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అభివృద్ధి పనులు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా.. అక్రమ అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరు సైతం మారడం లేదు. అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పుమంటున్నా.. జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకో లైట్ తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. ఇల్లీగల్ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. 'అనేవాళ్లు అంటూనే ఉంటారు. మనం చేసే పని చేసుకుందాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. స్థలం తక్కువైనా సెల్లార్లు తవ్వి 7, 8 అంతస్థుల నిర్మాణానికి ఏమాత్రం తగ్గేది లేదంటున్నారు. ఎవరికేం పోయేది లేకున్నా జీహెచ్ఎంసీ మాత్రం భారీగా తన ఆదాయాన్ని కోల్పోతోందనీ, ప్రజా సమస్యల పైన ప్రజల తరపున ప్రశ్నించడానికి శేర్లింగంపల్లి జనసేన పార్టీ "నమస్తే శేర్లింగంపల్లి" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ శేర్లింగంపల్లిగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. మాధవరెడ్డి చందానగర్ డివిజన్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, హఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ హరి నాయక్ మరియు పార్టీ నాయకులు విష్ణువర్ధన్ నాయుడు, శివ, పంతం రంగా శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్ మరియు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల మండలం, అడ్డతీగల పంచాయతీ పరిధిలో కూటమి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి పేరాబత్తుల రాజశేఖరంని భారీ మెజారిటీతో గెలిపించాలని ఒకటవ నెంబర్ మీద ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, కేశంకుర్తి ఆనందరావు, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణతో నరసాపురం మెగా అభిమానులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

